News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :295 | ఖమ్మం | సోమవారం, డిసెంబర్ 9, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# అబ్బురం.. గగనతల విన్యాసం

ప్రజాపాలన విజయోత్సవాల్లో ఆకట్టుకున్న ఏరోబాటిక్ షో
కిక్కిరిసిన హుస్సేన్‌సాగర్ పరిసరాలు

**హుస్సేన్ సాగర్ తీరంలో అందరినీ అలరించిన ఎయిర్ షో... హాజరైన సీఎం రేవంత్ రెడ్డి**

- తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
- విజయోత్సవాల్లో భాగంగా వాయుసేన విమానాలతో విన్యాసాలు
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

వివరాలు 2లో..



## మా మీద కోపంతో తెలంగాణ తల్లి రూపురేఖలు మాయం చేశాడు

- ఈ నెల 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- తెలంగాణ తల్లి రూపం మార్చడంపై కేటీఆర్ ఆగ్రహం
- రేపు తెలంగాణను కూడా మాయం చేస్తాడంటూ వ్యాఖ్యలు


వివరాలు 2లో..



## ఆ చార్జిషీట్ ను ప్రజెంటేషన్ గా భావిస్తున్నాం

- తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
- విమర్శిస్తూ చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు
- ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విమర్శిస్తున్నారన్న పొన్నం
- చార్జిషీట్ లో ప్రజా అంశాలుంటే పరిశీలిస్తామని వెల్లడి

వివరాలు 2లో..





# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

- తెలంగాణ తల్లి రూపం మార్పుపై తొలిసారిగా స్పందించిన కేసీఆర్
- నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న కాంగ్రెస్ సర్కారు
- విగ్రహం రూపంపై విమర్శలు
- తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు అవివేకంతో కూడిన చర్య అన్న కేసీఆర్

అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని, ప్రభుత్వ అసమర్థత వల్ల పాలన అస్తవ్యస్తంగా మారిందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని, ఎక్కడికక్కడ తిరగబడుతున్నారని చెప్పారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఆదివారం ఎర్రవల్లిలోని తన నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏం సాధించారని ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తోందని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చి.. అస్తిత్వంపై దాడి చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరులపై ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌ను అసెంబ్లీ వేదికగా నిలదీయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం సుమారు మూడు గంటల

వివరాలు 2లో..

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం
- నేడు నుంచి తెలంగాణ అసెంబ్లీ, మండలి సమావేశాలు
- ఎర్రవల్లి ఫాంహౌస్ లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కేసీఆర్ సమావేశం
- ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ



## నాలుగు సంస్థలు.. రూ.7,592 కోట్లు..



- 5,200 మందికి ఉపాధి కల్పించేలా పెట్టుబడుల ఒప్పందాలు
- తొలివిడతగా 12 ఎంఎస్ఎంఈ పార్కులు
- పారిశ్రామికీకరణతో యువతకు ఉపాధి
- అనుమతులు వచ్చిన వెంటనే పల్లెల్లో ఇంటింటికీ ఇంటర్నెట్ సేవలు
- ప్రజాపాలన విజయోత్సవాల్లో మంత్రి శ్రీధర్‌బాబు

: తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. పెట్టుబడులతో యువతకు ఉపాధి కల్పించి తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్‌ను మరింత పెంచుతామన్నారు. పారిశ్రామిక పెట్టుబడుల ప్రతిపాదనలకు వేగంగా అనుమతులు జారీ చేస్తున్నట్లు

వివరాలు 2లో..

## 5 బిల్లులు.. 2నివేదికలు

- అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- నేటి నుంచి సమావేశాలు
- తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేయనున్న సీఎం



రాష్ట్ర శాసనసభ సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. తొలిరోజు 5 బిల్లులు.. 2 నివేదికలను సభలో ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు బిల్లు (సవరణ), తెలంగాణ పురపాలక సంఘాల (సవరణ), హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (సవరణ), తెలంగాణ వస్తువులు, సేవల పన్ను (సవరణ), తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ)

వివరాలు 2లో..

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

- తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి
- విజయోత్సవాలు చేసుకుంటున్న కాంగ్రెస్
- చార్జిషీట్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ
- చార్జిషీట్ విడుదల చేసి ప్రభుత్వాన్ని ఏకిపారేసిన హరీశ్ రావు

తమ ఏడాది పాలనపై ఓవైపు అధికార కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటుంటే విపక్ష బీఆర్ఎస్, బీజేపీ పక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ చార్జిషీట్లు విడుదల చేస్తున్నాయి. తాజాగా, బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు కూడా రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ పాలన రైతుల సంక్షేమానికి రాహుకాలం అని, వ్యవసాయానికి గ్రహణం

వివరాలు 2లో..



## ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది

- మొన్న రాష్ట్రంలో మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు
- తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన వైసీపీ అధినేత జగన్
- పేరెంట్-టీచర్ సమావేశాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని వెల్లడి
- కూటమి ప్రభుత్వం పేరుమార్చి ప్రచారం చేసుకుంటోందని ఆగ్రహం
- సిగ్గనిపించడం లేదా? అంటూ ఫైర్

ఏపీలో కూటమి ప్రభుత్వం నిన్న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహించడంపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతి స్కూల్లో పేరెంట్స్ కమిటీ సమావేశాలు జరగడం సాధారణమైన విషయం అని, కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ సమావేశాల పేరు మార్చి ఆ మీటింగ్స్ ఏదో ఇప్పుడే

వివరాలు 2లో..



# అబ్బురం.. గగనతల విన్యాసం

ఆకాశంలో కళ్లు చెదిరేలా విమానాల విన్యాసాలు.. నేలపై జనం కేరింతలతో ఆదివారం సాయంత్రం హుస్సేన్‌సాగర్ పరిసరాలు హోరెత్తాయి. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఏరోబాటిక్ ప్రదర్శన.. ప్రత్యక్షంగా వీక్షించిన నగరవాసులను ఆకట్టుకుంది. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా 9 విమానాలతో భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ బృందం ప్రదర్శించిన విన్యాసాలు ఒళ్లు గగుర్పొడిచేలా సాగాయి. దాదాపు 25 నిమిషాల పాటు ఉత్కంఠభరితంగా, రోమాంచితంగా సాగాయి.

**మంత్రముగ్ధులైన సీఎం, మంత్రులు, చిన్నారులు, పెద్దలు**

ఈ విన్యాసాలను ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు ప్రత్యక్షంగా వీక్షించారు. సందర్శకులు.. నెక్లెస్‌రోడ్, ట్యాంక్‌బండ్‌పై కూర్చుని వీక్షించేలా అధికారులు కుర్చీలు ఏర్పాటుచేశారు. పలు ప్రాంతాల్లో భారీ తెరలపై ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ విన్యాసాలను చూసి సీఎం సహా ప్రజాప్రతినిధులు, అధికారులు, పిల్లలు, పెద్దలు మంత్రముగ్ధులయ్యారు.

**విన్యాసాలు ఇలా..**

ఈ ప్రదర్శనలో పాల్గొన్న భారత వాయుసేనకు చెందిన అధునాతన హ్యాక్ ఐ132 విమానాలు.. బారెల్ రోల్, వర్టికల్ చార్లీ, క్రాస్ ఓవర్, డాగ్ ఫైట్, సింక్రొనైజింగ్ బాలేరినా, డబుల్ హెలిక్స్ స్ట్రక్చర్‌తో పాటూ చివర్లో హార్ట్ ఫార్మేషన్‌తో మనసు దోచుకున్నాయి. విమానాలు ఒకదానితో ఒకటి ఢీకొంటాయా అనేంత సమీపంగా దూసుకెళ్లడం.. నిటారుగా ఆకాశంలోకి వెళ్లి ద

అంతే వేగంగా కిందకు రావడం.. 360 డిగ్రీల కోణంలో చక్కర్లు.. సాగర జలాలపై అత్యంత తక్కువ ఎత్తులో దూసుకెళుతూ చేసిన విన్యాసాలు వావ్ అనిపించేలా సాగాయి. ఈ విన్యాసాలను కెమెరాల్లో బంధించేందుకు సందర్శకులు పోటీపడ్డారు. ఈ విన్యాసాల సమయంలో నెక్లెస్‌రోడ్, తెలుగుతల్లి పైవంతెనపై వాహనదారులు ఎక్కడికక్కడ ఆగి ఆసక్తిగా తిలకించారు. సూర్యకిరణ్ బృందం నాయకుడు గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి, డిప్యూటీ లీడర్ కెప్టెన్ సిద్దేష్ కార్తీక్‌తో పాటు 12మంది పైలెట్లు, సాంకేతిక సిబ్బంది పాలుపంచుకున్నారు.

# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

పాటు కొనసాగింది. అసెంబ్లీలో, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి ఆయన దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, సీనియర్ నాయకులు హరీశ్‌రావు, మధుసూదనాచారి, జగదీశ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**గిరిజనులపై కేసులు.. హైడ్రాతో కూల్చివేతలు**

“లగచర్లలో ఫార్మా పరిశ్రమ పేరిట భూములను లాక్కుంటున్నారని స్థానిక గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తోంటే.. వారిపై ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తోంది. మూసీ సుందరీకరణ పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీల నివాసాలను కూలగొడుతోంది. హైడ్రా ముసుగులో పేదల ఆవాసాలను బుల్డోజర్లతో నిలువునా కూల్చేస్తోంది. ఇదేంటని అడిగిన భారాస నేతలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సాగునీటి రంగాన్ని అస్తవ్యస్తం చేసింది. సముద్రంలో వృథాగా కలుస్తున్న కాళేశ్వరం జలాలను ఎందుకు ఎత్తిపోయడం లేదు? కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగుల పరిస్థితి కూడా దారుణంగా తయారైంది. వారికి అందాల్సిన 5 డీఏలకు గాను ఒక్క డీఏనే ఇచ్చింది. దాన్ని కూడా 17 వాయిదాల్లో అందిస్తామని ప్రకటించడం సిగ్గుచేటు. భారాస ప్రభుత్వ హయాంలో గురుకుల విద్యాలయాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాం. గురుకులాలను కాంగ్రెస్ సర్కారు భ్రష్టు పట్టించింది. తినే తిండిని కూడా సరిగ్గా వండి పెట్టలేక పిల్లలకు విషాహారం పెడుతోంది. పిల్లలు చనిపోతున్న దారుణ దృశ్యాలు మనసును కలిచివేస్తున్నాయి. గురుకులాలను సక్రమంగా నడిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

**తెలంగాణ తల్లి భావన యావత్ సమాజానిది..**

తెలంగాణ తల్లి భావన నాది కాదు. యావత్ తెలంగాణ సమాజానిది. 70 ఏళ్ల కిందటే.. దాశరథి, రావెల్ల వెంకట్రామారావు వంటి తెలంగాణ కవులు తెలంగాణ తల్లి గురించి కీర్తించారు. ఈ సంగతి ఈ ప్రభుత్వానికి, దాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రికి తెలియదు. కేసీఆర్ పెట్టారని.. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని మూర త్వంతో వ్యవహరిస్తున్నారు. నన్ను ఆహ్వానించడం వెనక కోణం ఏదున్నా.. వచ్చిన మంత్రికి, ఆయన వెంట వచ్చినవారికి భోజనం పెట్టి సాదరంగా గౌరవించి పంపించాం. ఇది తెలంగాణ సంప్రదాయం. రైతుబంధును ఇంకా పెంచుతామని.. రైతులకు ఆశలు పెట్టి.. ఉన్నదాన్ని ప్రభుత్వం ఎగ్గొడుతోంది. తెలంగాణను అస్తవ్యస్తం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలి” అని కేసీఆర్ సూచించారు. గురుకులాల్లో పరిస్థితులపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో పార్టీ ఏర్పాటు చేసిన కమిటీ కేసీఆర్‌కు నివేదిక సమర్పించింది.

**సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

**రైతులకిచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదు: కేటీఆర్**

రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని, రుణమాఫీని అరకొరగా చేశారని, ఇప్పటివరకు రైతుభరోసా రాలేదని, కొనుగోలు కేంద్రాలు సరిగ్గా నడవని పరిస్థితి ఉందని, బోనస్ ఇవ్వకుండా దగా చేశారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్‌తో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొడంగల్, సంగారెడ్డి లాంటి ప్రాంతాల్లో దళిత, గిరిజన రైతులపై ప్రభుత్వం దాడులు చేస్తోందని, కేసులు పెట్టి.. నిర్బంధించి భూములు లాక్కుంటోందని ఆరోపించారు. పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 40 మంది రైతులు జైళ్లలో ఉన్నారని, వారందర్నీ తక్షణమే విడుదల చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చి అస్తిత్వంపై దాడి చేస్తున్నారని.. మూర ంగా, అనాలోచితంగా రూపాన్ని మార్చారని దుయ్యబట్టారు. తాజా మాజీ సర్పంచులకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. బీసీ డిక్లరేషన్, దళితబంధు, రైతుల సమస్యలు, సర్కారు అరాచకాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, కాంగ్రెస్ 420 హామీలను ఎండగడతామని చెప్పారు.

**ఫిబ్రవరి తర్వాత సభ్యత్వ నమోదు**

భారాస ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరి నెలాఖరున భారీ బహిరంగ సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఈ సభలో ఆయన ఎండగట్టనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు వీలుగా ఉండే ప్రాంతంలో సభ ఏర్పాటు చేయాలని నిర్ణయానికొచ్చారు. గత లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తర్వాత కేసీఆర్ బహిరంగ వేదికలపై ఎక్కడా మాట్లాడలేదు. ఫిబ్రవరిలో జరిగే ఈ బహిరంగ సభ వేదికగా తిరిగి రంగంలోకి దిగనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఫిబ్రవరి తర్వాత పార్టీ కమిటీలన్నింటినీ ఏర్పాటు చేయాలని, సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించాలని నిర్ణయించారు.

కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో, రారో.. మీరే చూస్తారు: హరీశ్‌రావు అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యలపై గళం విప్పుతామని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్‌తో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. “అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో చర్చ జరిగింది. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై అసెంబ్లీలో పోరాడుతాం. రెండు విడతల రైతుబంధు ఇవ్వాలని పట్టుబడతాం” అని తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. “అసెంబ్లీకి కేసీఆర్ వస్తారో, రారో అన్నది మీరే చూస్తారు” అని వ్యాఖ్యానించారు.

## అది తెలంగాణ తల్లి విగ్రహం కాదు... కాంగ్రెస్ మాత విగ్రహం

తెలంగాణ అధికార పక్షం కాంగ్రెస్ పార్టీ డిసెంబరు 9న రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సమాయత్తమవుతుండగా... విపక్ష బీఆర్ఎస్ మాటల దాడికి దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహం కాదని... అది కాంగ్రెస్ మాత విగ్రహం అని బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఈ విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని... కావాలంటే ఆ విగ్రహాన్ని మీ పార్టీ ఆఫీసులో పెట్టుకోండి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారులు, సాంస్కృతికవాదులు, శిల్పులు, అన్ని వర్గాల ప్రజల ఆలోచనల మేరకు నాడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్టు జగదీశ్ రెడ్డి తెలిపారు. ఎవరైనా సరే తల్లి గొప్పగా, గౌరవంగా, ఉన్నతంగా ఉండాలని కోరుకుంటారని... మనం పేదలమా, ఉన్నవాళ్లమా అని కాదు... ఎవరి అమ్మ వాళ్లకు గొప్ప అని స్పష్టం చేశారు. ఆ తల్లి ఉన్నతంగా ఉండాలని,
ఆ తల్లి తలపై కిరీటం ఉండాలని కోరుకుంటామని వివరించారు. “ఆ అమ్మ మనల్ని కని, గొప్పవాళ్లను చేసినందుకు గుర్తుగా ఆ కిరీటం ఉండాలని కోరుకుంటాం. కానీ ఇవాళ మీరు పెట్టుకుంటున్నది మీ కాంగ్రెస్ తల్లి విగ్రహం మాత్రమే. కాబట్టి ఆ విగ్రహాన్ని మీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులోనే పెట్టుకోండి. అంతేతప్ప, ప్రజల ఆస్తి అయిన సెక్రటేరియట్ లో ఆ విగ్రహం పెట్టడానికి వీల్లేదు. ఆ కార్యక్రమం కాంగ్రెస్ మాత విగ్రహావిష్కరణగానే భావిస్తున్నాం. ప్రజలు కూడా అలాగే భావిస్తారని అనుకుంటున్నాం” అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆ చార్జిషీట్ ను రిప్రజెంటేషన్ గా భావిస్తున్నాం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది పాలనను విమర్శిస్తూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చార్జిషీట్ విడుదల చేయడం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే తమను విమర్శిస్తున్నారని, ఇప్పుడు ఏడాది పూర్తి కాగానే చార్జిషీట్ అంటున్నారని మండిపడ్డారు. అయితే, ఈ చార్జిషీట్ ను విపక్షాలు తమకు ఇచ్చిన రిప్రజెంటేషన్ గా భావిస్తామని అన్నారు. అందులోని అంశాలు ప్రజలకు సంబంధించినవి అయితే వాటిని పరిశీలిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ వేర్వేరు కాదని, ఒక్కటే అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తల్లో.... ప్రభుత్వం ఎలా నడుస్తుంది? అంటూ పిల్లి శాపనార్థాలు పెట్టారని వెల్లడించారు. ప్రభుత్వాన్ని కూలగొడతామన్నారని, ఆ రెండు పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుంది.. ఇన్‌స్టాగ్రామ్ లో మరొకరితో లవ్.. చివరికి..

ప్రేమ గుడ్డిది అన్న నానుడి తరచూ వింటూనే ఉంటాం. కొన్ని సంఘటనలు చూస్తే ఇది నిజమే అనిపిస్తుంది. అయితే.. గుడ్డిగా ప్రేమలో పడ్డ జంటల్లో సక్సెస్ ఫుల్ గా సంసారం చేసుకుంటున్న వాళ్ళను వేళ్ళ మీద లెక్కపెట్టచ్చు. ప్రేమ మైకంలో పడిపోయి, వావి వరస లేకుండా గుడ్డిగా నమ్మి నేటి యువత గోతిలో పడుతున్నారు. కళ్లకు కనిపించిందే ప్రపంచం అని నమ్మి హద్దులు మీరు ప్రేమించుకుని పెళ్లిళ్లు చేసుకున్నోళ్ల సంసారాలు నెల కూడా విడాకుల కోసం కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఈ కోవకు చెందిందే ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఇంస్టాగ్రామ్ లవ్ స్టోరీ. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లెలోని ములకల చెరువు మండలం, వడ్డిపల్లికి చెందిన 23 ఏళ్ళ ఇంద్రశేఖర్, ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో తన ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన సిటిఎం కు చెందిన యువతితో ప్రేమలో పడ్డాడు. అయితే ఆ యువతికి అప్పటికే వివాహమై ఉండటం ఆమె సంసారంలో చిచ్చు పెట్టింది. ఏడాదిగా సాగుతున్న ఈ వ్యవహారాన్ని మహిళ భర్త పసిగట్టాడు. తన భార్యను తనకూ.. తన బిడ్డలకు కాకుండా విడదీసిన ఇంద్రశేఖర్ ను పట్టుకుని బుద్ధి చెప్పాలని డిసైడ్ అయ్యాడు ఆమె భర్త. తన అనుచరులతో ఇంద్రశేఖర్ ను వెంబడించి, మదనపల్లె జిల్లా ఆస్పత్రి వద్ద శనివారం రాత్రి ఇంద్రశేఖర్ ను పట్టుకున్నాడు. అనుచరులతో కలిసి తన భార్య ముందే ఆమె ఇంస్టాగ్రామ్ ప్రియున్ని చితగ్గొట్టి దేహశుద్ధి చేశాడు. గాయపడ్డ ఇంద్రశేఖర్ స్థానిక జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీస్ కేసు నమోదయ్యిందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.

## రేవంత్ ఏడాది పాలనపై చార్జిషీట్ విడుదల చేసిన హరీశ్ రావు

- మొదటి పేజి తరువాయి

అని అభివర్ణించారు. అధికారంలోకి రాగానే రుణమాఫీపై మొదటి సంతకం పెడతానని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక హామీని నిలుపుకోలేదని ఆరోపించారు. కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి నాలుగు కోట్ల ప్రజలను మోసం చేయగలిగినోడికి... మూడు కోట్ల దేవతలను మోసం చేయడం పెద్ద విషయమా? అని హరీశ్ రావు విమర్శించారు.

“బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎంత ధాన్యం పండిందన్నది దాచినా దాగని సత్యం. 2014-15లో 68 లక్షల టన్నుల వరి పండితే... 2023-24లో 1.68 కోట్ల మెట్రిక్ టన్నుల వరి పండింది. 2014-15లో 1.31 కోట్ల ఎకరాలు ఉన్న సాగు విస్తీర్ణం... 2023-24 నాటికి 2.22 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఇదంతా ఎవరి వల్ల సాధ్యమైందో రేవంత్ రెడ్డి చెప్పాలి” అని నిలదీశారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో రోడ్డెక్కని రంగం అంటూ లేదని, విద్యార్థుల నుంచి అవ్వా తాత వరకు అన్ని వర్గాల వారిని రోడ్ల మీదికి తెచ్చిన గొప్పదనం రేవంత్ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి అక్కడ కూడా తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నాడని, ఆయన మాట్లాడిన భాషకు అర్థం ఏమిటో ఆ దేవుడికే తెలియాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్ ఊసరవెల్లిలా రంగులు మార్చుతాడని, లగచర్ల రైతుల దెబ్బకు భయపడి ఇప్పుడు ఇండస్ట్రియల్ కారిడార్ అని మాటమార్చుతున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఉపాధి కల్పనపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే... కేటీఆర్ చెప్పినట్టు కల్వకుర్తిలో ఆయనకున్న 500 ఎకరాలను ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.

## ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది

- మొదటి పేజి తరువాయి

జరుగుతున్నట్టుగా ప్రచారం చేసుకుంటోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ స్టంట్స్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని జగన్ తెలిపారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను ఎంతో కష్టపడి తీర్చిదిద్దామని... కానీ ఆ స్కూళ్లను, విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. అమ్మకు వందనం పేరిట తల్లిదండ్రులకు సున్నం రాశారని, వారిని మోసం చేయడమే కాకుండా, రొటీన్ గా జరిగే పేరెంట్స్ సమావేశాలపై వారితో పబ్లిసిటీ చేయించుకుంటున్నారని జగన్ విమర్శించారు. ఈ ప్రపంచంలో చంద్రబాబు మాత్రమే ఇలాంటి మోసాలు చేయగలరని, ఇంతటి నటనా కౌశలం చంద్రబాబుకే సొంతం అని ఎద్దేవా చేశారు. “విద్యార్థులు-టీచర్లు-తల్లిదండ్రులతో సమావేశాలు కొత్త కాదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో అమలు చేసిన ప్రతి విప్లవాత్మక మార్పులో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకున్నాం. కానీ, ఈ సమావేశాలకు కొత్త పేర్లు పెట్టి తామేదో కొత్తగా చేస్తున్నామని చంద్రబాబు, ఇతర నేతలు భ్రమలు కల్పిస్తున్నారు. అంతేకాదు... పేరెంట్స్ కమిటీ సమావేశాలకు దాతల నుంచి చందాలు, వస్తు సామగ్రిని తీసుకోవాలని ఏకంగా సర్క్యులర్ పంపడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. మేం అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని ఆపేశారు. నిన్నటి పేరెంట్స్ కమిటీ సమావేశాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దీని గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యా రంగాన్ని దిగజార్చారు. కావాలనే సమస్యలు సృష్టించి, ఉద్దేశ పూర్వకంగా పిల్లలు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లేలా చేస్తున్నారు. తద్వారా వారి తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నారు. ఇప్పుడే అదే పిల్లల ముందుకు, తల్లిదండ్రుల ముందుకు వెళ్లి ఏమార్చే మాటలు చెప్పడానికి, వారిని మభ్యపెట్టడానికి సిగ్గేయడంలేదా?” అంటూ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు ఓ భారీ ట్వీట్ చేశారు.

## మా మీద కోపంతో తెలంగాణ తల్లి రూపురేఖలు మాయం చేశాడు

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 9న సచివాల యంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్క రణకు సిద్ధమవుతున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ టీవీ చానల్ తో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మా మీద కోపంతో ఇవాళ తెలంగాణ తల్లి రూపురేఖలు మాయం చేశాడు... రేపు తెలంగాణను కూడా మాయం చేస్తాడు... అప్పుడు కూడా మేం మౌనంగా ఉండాలా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల బతుకులు మార్చాలి కానీ, తెలంగాణ తల్లినే మార్చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిని దేవతలా చూసుకోవాలనే ఈ సమాజంలో... ప్రత్యేకించి తెలంగాణ తల్లిని పేదరాలిగా చూపించడం ఎంతవరకు సమంజసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇంత దిక్కుమాలిన మనస్తత్వం ఏంటి? అని విమర్శించారు. వారు పెడుతున్నది తెలంగాణ తల్లిని కాదు... కాంగ్రెస్ తల్లిని, ఢిల్లీ తల్లిని అని వ్యాఖ్యానించారు. అభయ హస్తంతో ఉన్న ఆ బొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పెట్టుకోవాలి కానీ, సచివాలయంలో పెట్టి తెలంగాణ తల్లి అంటే ఎలా? మెడ మీద తల ఉన్నవాడు ఎవడైనా అలా చేస్తాడా? అని మండిపడ్డారు. “ఆంధ్ర ప్రాంతం మద్రాసు నుంచి వేరుపడాలని పోరాటాలు జరిగిన నాడు ఆంధ్ర మాత ఉండేది. ఆ తర్వాత కాలంలో తెలంగాణ ప్రాంతంలో నిజాంకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగేటప్పుడు... మహాకవి దాశరథి, రావెళ్ల వెంకట రామారావు గారు తెలంగాణ తల్లి గురించి ప్రస్తావించారు. ఇక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలుగుతల్లి అన్నారు. తెలుగుతల్లి విగ్రహాలు ఇప్పుడెక్కడ ఉన్నాయి? తెలుగుతల్లి విగ్రహాలు రెండు చోట్ల మాత్రమే కనిపించేవి. ఒకటి సెక్రటేరియట్ ముందు, రెండోది మహబూబ్ నగర్ లో. మూడోది... తెలంగాణ ఉద్యమం వచ్చాక తిరుపతిలో ఏర్పాటు చేశారు. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. మరి తెలంగాణ కంటే పేద రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ మాత్రం ఘనంగా ఉండాలా...? అక్కడి తెలుగుతల్లి మాత్రం బంగారు కిరీటాలు, బంగారు నగలు ధరించి ఉండాలి... ఇక్కడ తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి భావదారిద్ర్యం వల్ల తెలంగాణ తల్లి ఒక పేదరాలిగా కనిపించాలా? ఇదేం దరిద్రపు ఆలోచనా విధానం? ఒక ముఖ్యమంత్రి తన సొంత రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా చెప్పుకుంటే అంతేకంటే భావదారిద్ర్యం ఇంకేదైనా ఉంటుందా? తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న పనికిమాలిన సలహా ఇచ్చిన పర్వెర్టెడ్ మేధావి ఎవరు... మేమా?
మేం ఉద్యమంలో పాల్గొని, జైళ్లకు వెళ్లిన వాళ్లం... ఇదంతా చూస్తుంటే మాకు ఆవేశం రాదా? ఆ రోజు తుపాకీ పట్టుకుని మాపైకి వచ్చినోడు... ఇవాళ జాక్ పాట్ తో సీఎం అయ్యి... మొత్తం తెలంగాణ రూపురేఖలు మార్చేస్తా, తెలంగాణ తల్లిని మార్చేస్తా, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అంటున్నాడు. అంతా మా మీద కోపంతో చేస్తున్నాడు. తెలంగాణ సెంటిమెంట్ ఇప్పటికీ ప్రజల్లో బలంగానే ఉంది. ప్రజలకు అన్నీ తెలుసు” అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## 5 బిల్లులు.. 2నివేదికలు

- మొదటి పేజి తరువాయి

బిల్లులు, 2022-23 సంవత్సరానికి గాను విద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదికను సభ ముందు ఉంచనున్నారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు, డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రకటన తదితర అంశాలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తారు. ఈ అంశంపై స్వల్ప చర్చ చేపట్టే అవకాశాలున్నాయి. తర్వాత పలు సంతాప తీర్మానాలు ప్రవేశపెడతారు. అనంతరం సభ వాయిదా పడే అవకాశాలున్నాయి. ఈ సమావేశాల్లోనే రైతు భరోసా విధివిధానాలపై చర్చించనున్నారు. రైతు భరోసాపై మంత్రిమండలి ఉపసంఘం పలు జిల్లాల్లో పర్యటించి.. రైతులు, రైతు సంఘాలు, కూలీలు తదితర వర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించింది. వాటిని క్రోడీకరించి.. నివేదిక అందజేసింది. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి.. అన్ని పార్టీల ఎమ్మెల్యేల నుంచి సూచనలను ప్రభుత్వం స్వీకరించనుంది. తొలిరోజు సోమవారం సభ ముగిసిన అనంతరం అసెంబ్లీ సమావేశాలకు కొంత విరామం ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ దఫా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎక్కువ మంది ఉండడంతో వారికి శిక్షణ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. 2-3 రోజుల శిక్షణ అనంతరం తిరిగి సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ అంశంపై బీఏసీలో చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకోనున్నారు.

# నాలుగు సంస్థలు.. రూ.7,592 కోట్లు..

- మొదటి పేజి తరువాయి

వివరించారు. తెలంగాణ ప్రగతిని నిలువరించాలని చాలా మంది విషప్రచారం చేసినా.. గత ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని ఏడాదిలో ప్రజాప్రభుత్వం చేసి చూపించిందన్నారు. స్థిరాస్తి రంగంలో తెలంగాణ ప్రపంచంలో నం.1గా ఉందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారమిక్కడ ఓ హోటల్‌లో ఇంటింటికీ ఇంటర్నెట్ అందించేందుకు ‘టీ-ఫైబర్’ ప్రాజెక్టు, ప్రజలకు పౌరసేవలు అందించేందుకు ‘మీసేవా’ యాప్‌ను ఆవిష్కరించారు. మంత్రి సమక్షంలో పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ నాలుగు సంస్థలతో రూ.7,592 కోట్ల పెట్టుబడులతో 5,200 మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు చేసుకున్నారు. టెక్నాలజీని వినియోగించి రైతులకు సురక్షితంగా రుణాలు ఇచ్చేందుకు హెచ్‌డీఎఫ్‌సీ ఒప్పందం చేసుకుందని, తద్వారా 30 రోజుల్లో పొందే రుణాన్ని రైతులకు రెండు రోజుల్లోనే తీసుకునేందుకు అవకాశం లభించిందని మంత్రి చెప్పారు. ‘తొలివిడత 12ఎంఎస్‌ఎంఈ పార్కులు అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఈ పార్కుల కోసం కేటాయించిన 2 వేల ఎకరాల్లో రూ.1,500 కోట్ల ఖర్చుతో ఏడాదిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం’ అని తెలిపారు.

**అన్ని గ్రామాల్లో ఇంటింటికీ ఇంటర్నెట్...**

ఇంటింటికీ ఇంటర్నెట్ అందించేందుకు టీ-ఫైబర్ ప్రాజెక్టు దాదాపు పూర్తికావొచ్చిందని అయితే కొన్ని అనుమతులు రావాల్సి ఉందని మంత్రి తెలిపారు. వచ్చిన తరువాత అన్ని గ్రామాల్లో నూరుశాతం గృహాలకు ఈ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. పెద్దపల్లిలోని ఆదివాసీ శ్రీరాంపూర్, సంగారెడ్డిలో సంగుపేట, నారాయణపేటలోని మద్దూర్ గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు.

**గత ప్రభుత్వంలో కాగితాలపైనే రాయితీలు...**

“గత ప్రభుత్వం చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను పట్టించుకోలేదు. అత్యధిక మందికి ఉపాధి కల్పించే ఈ పరిశ్రమలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. 2016 నుంచి ఈ పరిశ్రమలకు సంబంధించి రూ.4వేల కోట్ల రాయితీలు కాగితాలకే పరిమితమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక పాలసీ ప్రకటించింది. రాయితీలు ఇస్తున్నాం. గతంలోని రాయితీలన్నీ ఒక విధానం ద్వారా దశలవారీగా మంజూరు చేస్తాం. రాష్ట్రంలో మహిళల కోసం 119 మినీ పారిశ్రామికపార్కుల ఏర్పాటుకు కార్యాచరణ మొదలుపెట్టాం.

**రాష్ట్రంలో రూ.2లక్షల కోట్ల పెట్టుబడులకు ఆసక్తి..**

రాష్ట్రంలో రూ.2లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి దావోస్, అమెరికా, కొరియా పర్యటనలకు వెళ్లినపుడు దాదాపు రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు వివిధ సంస్థలు ముందుకు వచ్చాయి. స్థానికంగా ఉండే సంస్థలు రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు ఆసక్తి చూపాయి. టీజీఐపాస్ ఇప్పటికే 41 వేల మందికి ఉపాధి కల్పించే 1,597 యూనిట్లకు ఆమోదం తెలిపింది. మరో రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో కూడిన 8,882 యూనిట్లు ఆమోదం దశలో ఉన్నాయి. రూ.70-80 వేల కోట్ల పెట్టుబడులతో 16మెగా ప్రాజెక్టులు వస్తే.. ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూ.14,433 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. తద్వారా 8,894 మందికి ఉపాధి దొరుకుతుంది. ఈ ఏడాదిలో టీజీఐఐసీ ద్వారా 368 పరిశ్రమలకు భూకేటాయింపులు చేశాం. ఈ పరిశ్రమలు రూ.9 వేల కోట్ల పెట్టుబడులతో 33 వేల మందికి ఉపాధి అందించనున్నాయి” అని మంత్రి వివరించారు.

**ప్రారంభించిన ప్రాజెక్టులివీ..**

రాష్ట్రంలోని ప్రజలు ఇంటివద్దే పౌరసేవలు పొందేందుకు వీలుగా మీసేవా యాప్‌ను, రద్దీప్రాంతాల్లో సేవలు పొందేందుకు ఇంటరాక్టివ్ కియోస్క్‌ను మంత్రి ప్రారంభించారు.

జాతీయ భద్రతలో దేశం స్వావలంబన సాధించేందుకు బిట్స్‌పిలానీ జాతీయ భద్రతలో పరిశోధన ఎక్సలెన్స్ కేంద్రం (క్రెన్స్), టీ-వర్క్స్ మధ్య ఒప్పందం కుదిరింది. పరిశోధన, అభివృద్ధి, ప్రొటోటైప్స్, బూట్‌క్యాంపులు, సదస్సుల నిర్వహణకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. వ్యవసాయ డేటా ఎక్స్ఛేంజి (అడెక్స్)లోని సమాచారం ఆధారంగా చిన్న, సన్నకారు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు హెచ్‌డీఎఫ్‌సీతో వ్యవసాయశాఖ ఒప్పందం చేసుకుంది. మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించేందుకు విద్యార్థుల మానసిక ప్రవర్తన మదింపు చేసేందుకు తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో(టీజీన్యాబ్), ఐటీశాఖ సహకారంతో యునైటెడ్ వియ్ కేర్ స్టార్టప్ వాట్సప్ ఆధారిత ‘మిత్ర’ చాట్ అప్లికేషన్‌ను విడుదల చేసింది.

# పోలీస్ శాఖకు మెరుగైన సౌకర్యాలు రాష్ట్ర హోం మంత్రి అనిత హామీ

● ఆరిలోవ పోలీస్ స్టేషన్ నూతన ప్రాంగణం ప్రారంభం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 08 : రాష్ట్రంలో పోలీసు శాఖకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషిచేస్తామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. హనుమంతువాక వద్ద 17 గదులతో విశాలంగా నిర్మించిన ఆరిలోవ పోలీస్ స్టేషన్ నూతన ప్రాంగణాన్ని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావుతో కలిసి హెరీం మంత్రి ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ భవనంలో ఏసీపీ కార్యాలయం నిర్మాణం కోసం అదనపు అంతస్తు నిర్మించడానికి రూ.2.5 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ వసతి లోపంతో ఇంతకాలంగా దయనీయ పరిస్థితిలో ఉండేదని, ఇప్పుడు విశాల భవనంలోకి మారడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో పోలీస్ శాఖకు చాలా ప్రాంతాల్లో సరైన వసతి, మెరుగైన వాహనాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ కోసం పోలీస్ శాఖ ఉద్యోగులు పోలీసు వెల్ఫేర్ ఫండ్ నుండి రూ .40 లక్షలు ఇవ్వడం విరాళంగా హర్షదాయ కమన్నారు. అలాగే భీమిలి నియోజక వర్గం చిప్పాడలోని దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఫార్మా సిటికల్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ పోలీస్ స్టేషన్లో ఫర్నిచర్ కోసం రూ.16 లక్షలు విరాళంగా ఇచ్చారని యాజమాన్యాన్ని అభినందించారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ వద్ద మెరుగైన రహదారి నిమిత్తం జీవీఎంసీ నుండి కోటి రూపాయల మంజూరుకు కృషి చేస్తానన్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, డీఐజీ గోపీనాథ్, డీసీపీ అజిత్, ఏసీపీ అన్నపు నరసింహమూర్తి, సీఐ మల్లేశ్వరరావు, పోలీసు ఉన్నతాధికారులు, పదో వార్డ్ కార్పొరేటర్ రామలక్ష్మి పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ సన్యాసిరావు, వార్డు టీడీపీ, బీజేపీ నాయకులు హాజరయ్యారు. కాగా, ప్రస్తుతం ఆరిలోవ సెక్టర్ మూడులో రెండు గదుల్లో ఉన్న పోలీస్టేషన్లో వసతి చాలక ఎన్నో ఏళ్లుగా నానా ఇక్కట్లు పడ్డారు. 2018లో హనుమంతవాక వద్ద ఉన్న డెయిరీఫారానికి చెందిన ఒక ఎకరా స్థలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దీని నిర్మాణం కోసం కేటాయించిన 2.7 కోట్ల నిధులతో ఇటీవలే నిర్మాణం పూర్తి చేశారు.

## సిఎం కప్ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎంపీడీవో




డిసెంబర్ 09 ( సీ కే న్యూస్ )చేగుంట : చేగుంట మండల కేంద్రము లోని మోడల్ స్కూల్ మైదానంలో సిఎం కప్ -24 గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలు స్పోర్ట్స్ గేమ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన చేగుంట ఎంపిడివో చిన్న రెడ్డి ,చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఎంపిపి మాసుల శ్రీనివాస్ చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మొజామిల్ ఓ బి సి సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు కోచ్ కరణం గణేష్ చేగుంట ఏ ఓ నగేష్ పిటి లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## కొండ గుడి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 08 : మేరీమాత ఉత్సవాల సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో, రౌండ్ టేబుల్ ఇండియా డబ్ల్యూ ఆర్ ఆర్ టీ 356 వారి ఆర్థిక సహకారంతో, ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు దూర ప్రాంతాల నుండి వచ్చిన కొండగుడి భక్తులకు మహానదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమంలో ఉదయం రాగి జావా, మధ్యాహ్నం భోజనాలతో పాటు మజ్జిగ కూడా పంపిణీ చేస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్, వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్.సి .ఎం .ఎ . జహీర్ అహ్మద్, యువ నాయకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ్, కొండా. రాజీవ్ గాంధీ వివేకానంద సంస్థ వారు మతాల కు అతీతంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ ని అభినందించడం జరిగింది. రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్సుద్ అహ్మద్ మాట్లాడుతూ, ఈ అన్నదానంలో సుమారు 440%ా% మంది పాల్గొన్నారు అని, ఇలాంటి భారీ అన్నదాన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం వివేకానంద సంస్థ ద్వారా నిర్వహిస్తున్నామని సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలియజేశారు. అనంతరం లా అండ్ ఆర్డర్ ని చక్కగా నిర్వహిస్తున్న వన్ టౌన్ సి .ఐ. దేవుడు బాబు ని వివేకానంద సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు సత్తిబాబు, బానోజీ రావు ,సంస్థ మహిళా సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి కందుల నాగరాజు ఆర్థిక సహాయం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 08 : అల్లిపురం నెరేళ్ల కొనేరులో ఇటీవల మృతి చెందిన కళ్యాణపు ఆదినారాయణ కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అండగా నిలిచారు.వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అది తన కష్టంగా భావించి ఒక కుటుంబ సభ్యుడిగా వారికి భరోసా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.వృద్ధ మహిళలకు,వికలాంగులకు, వితంతువులకు, నిరుపేద విద్యార్థులకు తాను అండగా ఉండి వారికి సహాయం చేయడం జరిగిందని అన్నారు. అలాగే అనాధ,పేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు మృతి చెందితే వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని అన్నారు.

అదే విధంగా పేద నవ వదువులకు బంగారు తాళి బొట్టు , పట్టుబట్టలు,
పుష్పవతి అయిన అమ్మాయిలకు పట్టుబట్టలు, వెండి పట్టీలు కూడా అందజేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో
కొట్నాల రమేష్, అశోక్, శ్రీదేవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువకులకు ఇటుకలు తయారు చేసే యంత్రాన్ని అందించాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08 : మన గ్రామంలో దొరికే సహజ వనరులతో మట్టి, సున్నం, సిమెంటు కలిపి తయారు చేసిన ఇటుకలతో మనకు కావలసిన హంగులతో ఇంటిని మొదలుకొని వివిధ కట్టడాలు నిర్మించుకొని గాలి వెలుతురు సక్రమంగా వచ్చే విధంగా ఏర్పాటు చేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక తక్కువ పెట్టు బడితో అందమైన నివాస గృహాలు కట్టుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

ఆదివారం ఐటిడిఏ ప్రాంగణంలోని వైటీసీ లో మట్టితో సాంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి అనుకూలంగా మంచి మన్నిక కలిగిన నిర్మాణాల కొరకు తయారు చేస్తున్న మట్టి ఇటుకుల ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాల లో ఇంటి నిర్మాణాలు కూడా పాతకాలపు కట్టడాలు తక్కువ పెట్టుబడితో పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టితో అందమైన నివాస గృహాలు నిర్మించుకొని జీవనాధారం సాగిస్తే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా పది కాలాలపాటు జీవించవచ్చని అన్నారు. మట్టితో తయారు చేసిన ఇండ్లు, టాయిలెట్లు బాత్రూములు మరియు అంగన్వాడి సెంటర్లు ప్రతిదీ మనకు ఇష్టమైన పద్ధతిలో నిర్మించుకోవచ్చని, వీటిని నిర్మాణాని కి ఏమీ అంత ఖర్చు కాదని, సహజంగా ప్రతి గ్రామంలో చెరువులు, వాగులు, సెలయేర్లు పరిసరాల లో రకరకాల రాళు లభ్యమవుతాయని, మన పంట పొలాల్లోనే మనకు కావలసినంత మట్టి దొరుకుతుందని, ఇటికల తయారీకి 9 బొచ్చల మట్టి, ఒక బొచ్చె సిమెంటు, ఒక కేజీ తెల్ల సిమెంటును కలిపి కావలసిన సైజులో ఇటుకలు తయారు చేసుకొని వెదురు కర్రలతో మనకు కావలసిన రీతిలో అందమైన ఇంటి నిర్మాణాలు తక్కువ సమయంలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. మట్టి ఇటుకల తయారీ గురించి గతంలో కొంత మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ తీసుకున్న గిరిజనులు వారి వారి గ్రామాలలో అవగాహన కల్పించి మట్టి ఇటుకలు తయారు చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా వారి వారి గ్రామాలలో మట్టి ఇటుకలు తయారు చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవడానికి ముందుకు వచ్చే గిరిజన నిరుద్యోగ యువకులకు ఇటుకలు తయారు చేసే యంత్రాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. మట్టితో తయారు చేసిన ఇండ్ల వల్ల అన్ని కాలాలలో వాతావరణం అహ్లాదకరం గా ఉండి ఎటువంటి రుగ్మతలు దరి చేరకుండా మంచి ఆరోగ్యంగా జీవించ వచ్చని, అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైనా ప్రమాదం సంభవించిన ఇటువంటి గృహాలలో నివసించే గిరిజనులకు ఎటువంటి ప్రాణ నష్టం అనేది జరగదని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక, కంకర అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలి.

● బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, కంకర ,మట్టి అక్రమ తరలింపుపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటన లో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్, కంకరకు అనుమతులు లేకున్నా కాంట్రాక్టర్లు ప్రభుత్వ పనుల లో అక్రమ పద్ధతిలో, దొడ్డిదారిన రవాణా చేసుకుంటూ పనులు చేస్తున్నారని ఆరోపించారు.మమ్ముళ్ళ మత్తుకు అలవాటు పడిన కొంతమంది మైనింగ్, ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. పిర్యాదులు వచ్చినప్పుడు నాలుగు రోజులు హడావుడి చేయడం తర్వాత అటువైపున కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదే విదంగా కొంత మంది రాజకీయ నాయకులు నియోజకవర్గం లో ఇసుక ర్యాంప్ లు నడవకుండా ఉద్దేశపూర్వకంగా కుట్రలు చేసి లక్షల రూపాయలు నెలవారీ మమ్ముళ్ళు వసూలు చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి పడేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ ఇసుక, కంకర, గ్రావెల్ తవ్వకాల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనంపై, పరోక్షంగా సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై, మమ్ముళ్లు వసూలు చేస్తున్న రాజకీయ నాయకుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణం నియోజకవర్గ పరిధిలో ఇసుక రీచ్ ల సర్వే నిర్వహించి ఇసుక ర్యాంప్ లు తెలరవాలని అదే విధంగా గ్రావెల్ క్వారీలకు అనుమతులు మంజూరు చెయ్యాలని మరియు బిల్లు తో కూడిన కంకర అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చెయ్యాలని కోరినారు లేనియెడల బీఎస్పీ తరుపున పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# జర్నలిస్టులు సహకారం మరపురానిది

● పాత్రికేయులు పిల్లలకు ఉచితంగా విఎంఆర్డీఏ సందర్శనీయ ప్రాంతాలు
● ఘనంగా ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వన సమారాధన వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 08: రాజకీయంగా ఎదిగేందుకు తనకు జర్నలిస్టులు అందించిన సహకారం మరపురానిదని వారికి తాను ఎప్పుడు కృతజ్ఞుడు గానే ఉంటానని విఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం ప్రణవ్ గోపాల్ అన్నారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల విశాఖ యూనిట్ల ఆధ్వర్యంలో ఆదివారం శివాజీ పార్క్ యోగ కేంద్రం లో పెద్ద ఎత్తున నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో ప్రణవ్ గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరంతరం సమాజం కోసం పాటుపడే జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందన్నారు. పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే విఎంఆర్డిఏ సందర్శనీయ ప్రాంతాల్లో పాత్రికేయులు పిల్లలకు ఉచితంగా ప్రవేశం కల్పించే విషయమై కమిషనర్ తో త్వరలో మాట్లాడుతానన్నారు.. ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చించి అప్పుడు అధికారికంగా ప్రకటించడం జరుగుతుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన స్థితప్రజ్ఞ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వై వి వి సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులతోనే సమాజ ప్రగతి సాధ్యమన్నారు. అలాగే నేటి తరం పిల్లలకు తల్లిదండ్రులు పూర్తిస్థాయిలోఅన్ని అంశాలు పై అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంచే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ నగర అధ్యక్షులు పి నారాయణ. కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ ప్రతి యేటా దసరా, దీపావళి,సంక్రాతి,ఉగాది వంటి ముఖ్యమైన పండుగలతో పాటు వనసమారాధన కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు. సేవలు అందిస్తున్నామన్నారు. ఉదయం అల్పాహారంతో వన సమారాధన కార్యక్రమం ప్రారంభం కాగా మౌనిక పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని తాకాయి.అలాగే జర్నలిస్టుల కుటుంబ సభ్యుల్లో మహిళలకు పిల్లలకు మెహందీ తో పాటు,ప్రతి ఒక్కరికి డజన్ గాజులు. రవిక, పండ్లు. ఒక గిఫ్ట్ బాక్స్ ను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె.మదన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి కె శ్రీనివాసరావు. ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ సాంబశివరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరపు రవికుమార్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, కె. మురళీ కృష్ణ, టి. కృష్ణ మూర్తి నాయుడు,పక్కి వేణు గోపాల్, పట్టెపు నాగేశ్వరరావు గాజువాక యూనిట్ నుంచి రాంబాబు, శిరీష, ఆనంద్, నగేష్ బాబు భీమిలి, పద్మనాభము, మధుర వాడ, గాజువాక, గోపాల పట్నం ప్రాంతాలతో పాటు సుమారు 550 మంది పాల్గొన్నారు.

# ఐటిడిఏ ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 08,

శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి దేశ విదేశాల నుండి భక్తులతో పాటు టూరిస్టులు అధికంగా వస్తుంటారని, వారికి గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ట్రైబల్ మ్యూజియం మరియు ఆదివాసి వంటకాల నిర్వహణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో నిర్మాణం చేపడుతున్న గడ్డి ఇండ్లను మరియు టూరిస్టులకు ఆదివాసి వంటకాలు మరియు కోయ కల్చర్కు సంబంధించిన వస్తువులు అందించే స్టాల్స్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ట్రైబల్ కల్చర్ ఉట్టిపడేలా అన్ని హంగులతో తయారు చేయాలని అన్నారు. అలాగే బొజ్జిగుప్ప నారాయణపేట గ్రామాలలో ప్రతి పాతకాలం ఇంటికి సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన చిత్రాలు పెయింటింగ్ ద్వారా వేయించాలని, గ్రామంలో ప్రవేశించగానే వెదురుతో తయారుచేసిన కోయ కల్చర్ సంబంధించిన వస్తువులు పర్యాటకులకు కనిపించాలని, ఆదివాసి వంటకాలు రాగి జావా జొన్న జావా



ఆకుకూరల వంటకాలు టూరిస్టులు ఇష్టపడే విధంగా తయారు చేయాలని అన్నారు. సాయంత్రం బస చేసే టూరిస్టుల కు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన వివిధ రకాల డ్యాన్స్ ప్రోగ్రాములు ఏర్పాట్లు చేయాలని, ట్రైబల్ మ్యూజియం మరియు బొజ్జ గోప్ప గ్రామానికి ప్రవేశించే ముందు పూర్తి స్థాయిలో సోలార్ లైట్లు అమర్చి ఆ ప్రదేశం అంతా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలకు సంబంధించిన మర్యాద పూర్వకమైన వాతావరణం టూరిస్టుల కు కలిగేలా చేయాలని అందుకు గ్రామంలోని గిరిజనులు అధికారులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఈవో శ్రీనివాస్, ఆర్ ఐ లు వెంకటేశ్వర్లు, నరసింహారావు, పంచాయతీ సెక్రటరీలు స్రవంతి, సురేందర్, ఏపీఎం హేమంత్ ని, ఏపీఎం హెచ్ఆర్డి నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాపురం రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 8,

కరకగూడెం మండలం వీరాపురం క్రాస్ రోడ్ లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడడంతో ఆళ్లపల్లి మండలం నడిగూడెం గ్రామానికి చెందిన పాయం రవితేజకు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన పాయం రవితేజను కరకగూడెం ఎస్సై రాజేందర్ 108 వాహనంలో మణుగూరుకు తరలించారు.


## నవోదయ స్కూల్ ను అశ్వాపురం మండలం లోనే ఏర్పాటు చేయాలి.

మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,అశ్వాపురంలో నవోదయ స్కూల్ కొరకు గత తెలంగాణ ప్రభుత్వం కాలంలో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు చొరవ తో ఏజెన్సీ ప్రాంతానికి ప్రభుత్వ భూమి వున్న అశ్వాపురం మండలం లో ప్రభుత్వ భూమి 30 ఎకరములు ను అప్పటి కలెక్టర్ నవోదయ స్కూల్ కు కేటాయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించరూ. అలాగే నవోదయ స్కూల్ ప్రదేశానికి 1, 50 కోట్ల తో బి టి రోడ్డు శాంక్షన్ చేసి టెండర్లు కూడా అయిపోయినాయి. కావున ఈ నవోదయ స్కూల్ ను వేరే మండలానికి తరలించడానికి వీళ్ళేదు. అలాగే గత ప్రభుత్వం లో సీతారామ పంప్ హౌస్ దగ్గర ప్రభుత్వ భూమి 50 ఎకరాలలో పాల్ టెక్నిక్ కాలేజీ కి స్థలం కేటాయిస్తే ఆ కాలేజీ ని కృష్ణ సాగర్ కు తరలించారు. గత ప్రభుత్వం లో అశ్వాపురం మండలానికి నవోదయ, పాల్ టెక్నిక్ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే ఈ ప్రభుత్వం లో ఆ సంస్థలు వేరే మండలానికి తరలి వెళ్లడం మండల ప్రజల దురదృష్టకరం..ఆ సంస్థలు అశ్వాపురం మండలం లోనే నెలకొల్పాలని కోరుతున్నాము.

## ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 08 : జ్ఞానాపురం కూడలిలోని వెలసిన ఎర్ని మాంబ అమ్మవారి ఆలయం భాద్రపద మాసం ఆదివారాన్ని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. దేవదాయ శాఖ ఈవో డి.వి. ఎస్. సురేష్ ఆధ్వర్యంలో ఆలయ పూజారమ్మ వాసుపల్లి విజయమ్మ అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. ఆదివారం ఉదయం నుంచి అమ్మవారికి అర్చకులు శ్రీకాంత్ శర్మ కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ప్రసాద్, రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థ సభ్యులు భక్తుల సౌకర్యాలను పర్య వేక్షించారు.

## మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలి.

- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి వినతిపత్రం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,భద్రాచలం పట్టణంలో నివసిస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... భద్రాచల పట్టణంలో అనేక సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలు సొంత ఇల్లు లేక అనేక సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో జీవనానికి కొనసాగిస్తున్నారని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం లో పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు దక్కుతాయని ఆశతో ఉన్నవారికి నిరాశ మిగిలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన పేదల సొంతింటి కల నెరవేరుతుందని అనుకునే లోపే మరల భంగపాటు జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. గతంలో మనుబోతుల చెరువు ప్రాంతంలో నిరుపేదలు తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకున్నప్పుడు అప్పటి తహసిల్దార్,ఆర్డీవో ఇచ్చిన హామీలను కూడా పట్టించుకోవడం అనేది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పేదలు తమకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అమర నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ఆర్డీవోతో మహాజన నేత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఫోన్ ద్వారా వివరణ అడగడం తో సొంతిల్లు లేని నీరు పేదలకు



తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన మాకు ఇవ్వకుండా వేరే వారికి ఇవ్వడంతో గతంలో ఎమ్మార్వో ఆర్డీవో మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకి వినతిపత్రం అందజేశారు. అని తెలిపారు. ఉంటానికి ఇంటి స్థలం లేక అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నామని, ఇందిరమ్మ పథకం సొంత స్థలం ఉన్న వాళ్ళకి వర్తిస్తుందని, సొంత స్థలం లేని మాలాంటి వాళ్ళ పరిస్థితి ఏంటని మొరపెట్టుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం సొంత స్థలం లేనటువంటి మాలాంటి నిరుపేదలకు స్థలం ఇప్పించి, ఇందిరమ్మ ఇల్లు వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు. మాదిగ మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షులు కొప్పుల నాగమణి, జిల్లా కార్యదర్శి గడ్డల కృష్ణ వేణి, మహాజన మహిళ సమైఖ్య జిల్లా ఉపధ్యక్షురాలు కుంచర్ల కుమారి, మండల నాయకులు ఉషారాణి, దుబ్బికుంట మేరీ, పెద్దింటి లలిత కుమారి, రావుల నిర్మలమ్మ,కోట కల్యాణి,స్వాతి,పార్వతి, ఎస్.కె రహీమా, కృష్ణ వేణి,సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మేమెంత శాతం ఉన్నామో మాకంత వాటా ఇవ్వాల్సిందే.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08, రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి తాళ్ల రవికుమార్ బండ నాగేశ్వరరావు అనుకోజు నరసింహ చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీర బ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసి ఐక్యవేదిక సమావేశంలో (33 కులాల కన్వీనర్ల) వారు పాల్గొని మాట్లాడుతూ ఈ 75 సంవత్సరాల నుండి బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. బీసీలకు 50 % రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ స్కీం ను వెంటనే తొలిగించాలని ధీనివల్ల బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతారావు కొమ్మనాపల్లి రమణ ఏకుల రామచంద్రరావు, ఆనుమల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సాయిబాబా రథోత్సవం....!




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 08,

భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాలదారులచే రథోత్సవం శ్రీ సాయిబాబా మందిరము లో ఆదివారం కన్నుల పండగల వైభవంగా సాయి నామస్మరణంతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపు గా బాణసంచా తో గోదావరికి బాబా వారి ఉత్సవ మూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్ర స్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. బాబా మాల ధరించిన భక్తులు భక్తి శ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు ఒంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం తో పాటు మాల ధరించిన బాబా భక్తులకు నిత్య అన్నదాన అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం.

- గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి
- సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్ నియామకం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా గుగులోత్ భద్రు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా బానోత్ శ్రీనివాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని అన్నారు ముఖ్యంగా గిరిజన రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని

అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు ప్రతాప్ నాయక్, శ్రీకాంత్ నాయక్, బానోత్ వీరేందర్ కుమార్, నునవత్ రాజా తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో మృతి చెందిన సింగరేణి కార్మికుడు.

- సింగరేణి కార్మికుడు రుద్రాక్షల కృష్ణ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,మణుగూరు పీవీ కాలనీ కి చెందిన సింగరేణి ఉద్యోగి రుద్రాక్షల కృష్ణ గుండెపోటుతో మృతి చెందినారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి కృష్ణ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

ఈ యొక్క కార్యక్రమానికి ,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిరుమలరావు, సుబ్బారెడ్డి , గణేష్ రెడ్డి ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన

- త్వరలో పోరాట కార్యాచరణ
- పెన్షనర్ల సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల –సమస్యల పరిష్కారం పట్ల నాన్చివేత ధోరణిని అవలంభిస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం –ఆధ్వర్యంలో పెన్షనర్ల సదస్సు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య –అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించి నాలుగు విడతల డిఏ పెండింగ్లో ఉందని –సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు నగదు రహిత వైద్యం గురించి పదే పదే చెబుతున్నప్పటికీ అమలు కావడం లేదని, వృద్ధాప్యంలో అనారోగ్య పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నగదు రహిత వైద్యం అందక పెన్షనర్లు తీవ్ర –ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్రబాబు తెలిపారు. తక్షణం పెన్షనర్లకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేవిధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇటీవల కాలంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షనర్ల బెన్ఫిట్స్ అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మార్చిలో పదవి విరమణ పొందిన వారికి సైతం ఇప్పటి –వరకు బెన్ఫిట్సన్ను ప్రభుత్వం అందించడం లేదని పదవి విరమణ పొందిన వెంటనే ఆర్థిక ఇతర విషయాలను –అమలయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. పిఆర్సి అమలులో సైతం జాప్యం జరుగుతుందని ప్రస్తుత ముఖ్యమంత్రి పిఆర్సిపై ఇచ్చిన హామీని నిలబెట్టుకునేవిధంగా సత్వరం ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. పై –డిమాండ్ల సాధనకు తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో త్వరలో ఆందోళనబాట పడతామని ఇందుకు తగిన కార్యాచరణ రూపొందించుకున్నట్లు రాజేంద్రబాబు తెలిపారు. ఇతర సంఘాలను కలుపుకుని జేఏసిగా ఏర్పడడం జరిగిందని ఉమ్మడి ఎజెండాతో జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాడుతుందన్నారు. ఈ సదస్సులో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి నర్సింగరావు, సీనియర్ ఉపాధ్యక్షులు వి. రాంమనోహర్, దేశ్ పాండే, వి. –మనోహర్రాజు, నాగిరెడ్డి తదితరులు ప్రసంగించగా కొల్లికొండ శరత్ బాబు సభకు స్వాగతం పలికిన ఈ సమావేశంలో కె. –సుధీర్ బాబు యాదయ్య, అంజయ్య, సూర్యనారాయణ, ఆళ్ల రామారావు, నర్సయ్య, కె. కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, రవికుమార్, –భాస్కరాచారి, శరత్బాబు తదితరులు పాల్గొన్నారు. సదస్సుకు ముందు మహాత్మగాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు –పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రశ్నించే గొంతుక మూగబోయింది.

- ప్రసాద్ సంస్మరణ సభలో అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి




**సికె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం :** ప్రజల పక్షాన రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం ప్రశ్నిస్తూ పోరాడే పోటు ప్రసాద్ మరణంతో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగిన పోటు ప్రసాద్ సంస్మరణ సభలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ మరణం ఓ షాక్ అని ఊహించని ఈ పరిణామం నుంచి కోలుకోవడం పార్టీ శ్రేణులకే కాదు ఆయన సన్నిహితులకు ఇబ్బందికరమేనన్నారు. ప్రసాద్ అనారోగ్యానికి గురై మరణానికి దగ్గరగా ఉన్న దాఖలాలు లేవని అయినా ఆకస్మిక మరణం పొందడం బాధాకరమన్నారు. హక్కుల కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాడే ప్రసాద్ లాంటి వారిని కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటన్నారు. హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నినదిస్తూ, వివరిస్తూ రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు సాగించే వ్యక్తులను కోల్పోవడం ఈ వ్యవస్థకు చాలా నష్టమన్నారు. పోటు ప్రసాద్ మితభాషి అని ఇలా ఉండేవారిలో సామాజిక పరమైన సంఘర్షణ ఉంటుందన్నారు. ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి పోరాటాలు సాగిస్తున్న వ్యక్తులు మరణించడం అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని నష్టమన్నారు.

**తుదిశ్వాస వరకు పోరాడిన ప్రసాద్ : పువ్వాడ**

పోటు ప్రసాద్ తుద్విశ్వాస వరకు ప్రజల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం పోరాడారని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ విద్యాభ్యాసం కోసం ఖమ్మం వచ్చిన ప్రసాద్ విద్యార్థి ఉద్యమ నేతగా ఎదిగారని కమ్యూనిస్టు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని పలు సమస్యల పరిష్కారం కోసం జరిగిన పోరాటంలో ముందు భాగంలో నిలిచారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబం యావత్ పార్టీకి అంకితమై పనిచేసిందని సమాజ మార్పు కోసం ఆ కుటుంబం చేసిన త్యాగం వెలకట్ట లేనిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కడ వరకు ప్రయత్నించడమే అత్యుత్తమ కమ్యూనిస్టు లక్షణమని ఆ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ ఉండాలని పువ్వాడ సూచించారు.

**జిల్లా శాఖను ఆదర్శంగా నిలిపారు :పల్లా వెంకట రెడ్డి**

కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వేళ ఖమ్మం జిల్లా సమితిని రాష్ట్రంలోనే మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిపిన ప్రసాద్ మహోన్నతుడని నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జన్మించిన పోటు ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించారన్నారు. పోటు ప్రసాద్ కుటుంబానికి ఎనలేని చరిత్ర ఉందని ఆ కుటుంబ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ప్రసాద్ సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆదర్శవంతమైన విప్లవకారున్ని పార్టీ కోల్పోయిందన్నారు.

**ఆదర్శవంతమైన కమ్యూనిస్టు ప్రసాద్: ముప్పాళ్ల**

ఆదర్శవంతమైన కమ్యూనిస్టులలో పోటు ప్రసాద్ ఒకరని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే. ఆయనకు ఇచ్చే నివాళి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ప్రసాద్లో లౌక్యం ఉందని అదే సమయంలో బాధ్యతల విషయంలో రాజీపడే వాడు కాదన్నారు. ఈ సభలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్, ఎ. వనజ, బాగం హేమంతరావు, పశ్య పద్మ, ఎస్ కె సాబీర్పషా, మహ్మద్ మౌలానా, గుమ్మడి నర్సయ్య, ఆవునూరి మధు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, పోతినేని సుదర్శన్, పోట్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు. ఈ సభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

# ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా పాలన

- ప్రభుత్వాలు మారినా అపరిష్కృతంగానే ప్రజా సమస్యలు
- శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులకు పూర్వ వైభవం తథ్యం
- సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ 18వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- 25 మందితో ఖమ్మం డివిజన్ కమిటీ.. కార్యదర్శిగా వై. విక్రమ్




**సికె న్యూస్ ప్రతినిధి.ఖమ్మం:** ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యలు అపరిష్కృతంగానే ఉంటున్నాయని, ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శ్రీలంక తరహాలో మనదేశంలోనూ కమ్యూనిస్టుల పాలన తథ్యమనే విశ్వాసంతో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలోని సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణలో సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ మహాసభలో తమ్మినేని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కేసీఆర్ పదేళ్లు ప్రజాస్వామ్య కోణానికి విరుద్ధంగా పాలించారన్నారు. ప్రజల బతుకులు బాగుపడాలంటే ఏ పార్టీ చెప్పినా సమస్యలు ఒకే విధంగా ఉంటాయన్నారు. విద్య, వైద్యం, భూమి, ఉద్యోగం, ఉపాధి, సరైన వేతనం, సామాజిక న్యాయం ఉన్నప్పుడు ప్రతి కుటుంబం హాయిగా... సోషలిజం తరహాలో జీవిస్తాయని వివరించారు. ఏ పార్టీ చెప్పినా ఈ ఏడు అంశాల గురించే చెబుతుంటాయని, కమ్యూనిస్టులు వీటన్నింటినీ ప్రభుత్వమే సమకూర్చాలంటే... బూర్జువా పార్టీలు వీటిని ప్రైవేట్ చేతిలో పెడతాయని తెలిపారు. కమ్యూనిస్టు రాజ్యంలోనే విద్య, వైద్యం ఉచితంగా లభిస్తాయని చెప్పారు. పరిశ్రమలు రావాలన్నా.. ఉద్యోగ కల్పన జరగాలన్నా.. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలన్నా... ఎర్రజెండా రాజ్యంలోనే సాధ్యమని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్పా... మిగిలిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటీ సంపూర్ణంగా అమలు కాలేదు అన్నారు. రైతుబంధు కింద ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు వస్తాయని ఓటు వేస్తే ఉన్న రూ.10 వేలు పోయాయని అన్నారు. ఏడాది కాలంగా రైతు భరోసా పంట పెట్టుబడి పథకాన్ని అమలు చేయడం లేదని మండిపడ్డారు. వ్యవసాయ కార్మికులకు రూ. 12,000, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగులకు భృతి ఇవేవీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా గత కెసిఆర్ ప్రభుత్వం 5 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తే.. రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చాక మిగిలిన మూడు లక్షల ఎకరాలకు పట్టాలిస్తామన్న హామీ, హామీగానే మిగిలిందన్నారు. పట్టాలు ఇవ్వకపోగా భూములు లాక్కోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మసిటీ పేరుతో లగచర్లలో 3000 ఎకరాల గిరిజనుల భూములను బలవంతంగా లాక్కునేందుకు యత్నించారని గుర్తు చేశారు. సీపీఐ (ఎం) బృందం లగచర్ల పర్యటనకు తొలుత అనుమతి నిరాకరించిన సీఎం... రాష్ట్రవ్యాప్తంగా ఎర్రజెండాలు ఉద్యమిస్తాయని హెచ్చరించడంతో అనుమతించారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం అక్కడున్న భూములకు మార్కెట్ వ్యాల్యూ ప్రకారం నాలుగు రెట్లు అదనంగా చెల్లించాలని తాము సీఎంను డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత ఫార్మాసిటీ ఏర్పాటు ను విరమించుకోవడం కమ్యూనిస్టుల విజయంగా పేర్కొన్నారు. ఓట్లూ సీట్లూ లేకున్నా ఎర్రజెండా గుండె బలంతోనే ఇదీ సాధ్యమైందన్నారు. పక్కనున్న శ్రీలంకలో మూడు శాతం ఓట్లున్న కమ్యూనిస్టులు అప్పటి ప్రధాని రాజపక్సే నిరంకుశ విధానాలపై తిరుగుబాటు చేయడంలో విజయం సాధించారని, పలితంగా ఆ దేశ ప్రజలు కమ్యూనిస్టు నాయకుడు దిసనాయకే 49% ఓట్లతో పట్టం కట్టారని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ మూడింట రెండొంతుల సీట్లను కమ్యూనిస్టులు సాధించటం గమనార్హం అని తెలిపారు. మన దేశంలోనూ ప్రభుత్వాలు అదే తరహా పాలను కొనసాగిస్తున్నాయని, ఇదే నిరంకుశ పాలన కొనసాగితే దేశంలోనూ కమ్యూనిస్టుల పాలన వస్తుందనే విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులకు పూర్వ వైభవం తథ్యం అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, నాగసులోచన అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం సాయిబాబు, పోతినేని సుదర్శన్ కూడా ప్రసంగించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా సభ వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది.

**భారీ ర్యాలీ..**

మహాసభల ప్రారంభోత్సవానికి ముందు చర్చి కాంపౌండ్ నుంచి బోనకల్ రోడ్డు లోని సెయింట్ మేరీస్ పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎరుపు రంగు చీరలు ధరించి మహిళలు కోలాట నృత్యాలు చేస్తూ సాగించిన ప్రదర్శన ఆకట్టుకుంది. పార్టీ సీనియర్ నాయకులు బండారు యాకయ్య పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షవర్గం మహాసభను కొనసాగించింది. యర్రా శ్రీనివాసరావు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 25 మందితో ఖమ్మం డివిజన్ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా వై. విక్రమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, భూక్యా వీరభద్రం , బండి రమేష్, బొంతు రాంబాబు, జిల్లా నాయకులు బండి పద్మ ,అఫ్రోజ్ సమీనా, పి రమ్య, యర్రా శ్రీనివాసరావు, బషీరుద్దీన్, నందిపాటి మనోహర్, బి వి కే మేనేజర్ శ్రీనివాస్ రావు, పారుపల్లి ఝాన్సీ ,తుమ్మ విష్ణువర్ధన్, మెరుగు సత్యనారాయణ, బండారు రమేష్, ఎస్.కె నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్ ,భూక్యా శ్రీను, బత్తిని ఉపేందర్, ఎస్ కే మీరా సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలే అమరులకు సరైన నివాళి

- పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితమవుదాం
- మోడీ పాలనలో ప్రభుత్వ రంగం నిర్వీర్యం
- అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెట్టే యత్నం
- పోటు ప్రసాద్ సంస్మరణ సభలో అమర్జిత్ కౌర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ బహుముఖ పోరాటాలకు నేతృత్వం వహించి అమరులైన వారికి ప్రజా పోరాటాల కొనసాగింపే సరైన నివాళి అని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి అమర్జిత్ కౌర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి కార్మిక నాయకునిగా, కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన పోటు ప్రసాద్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. గత నెల 27న మరణించిన సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సంస్కరణ సభ ఖమ్మంలోని పాత మమత మెడికల్ కళాశాలలోని పువ్వాడ ఆడిటోరియంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో అమర్జిత్ కౌర్ మాట్లాడుతూ పోటు ప్రసాద్ కుటుంబం మూడు తరాల నుంచి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ వచ్చారని మూడో తరం వారైనా పోటు ప్రసాద్ విద్యార్థి ఉద్యమంలోనూ, కార్మిక ఉద్యమంలోనూ ఎంతో నిబద్ధతతో పని చేశారని సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ శ్రేణులను ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేసేవారని కౌర్ తెలిపారు. పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ఈ దశలో ప్రజా పోరాటాల ఉధృతి అవసరమని ఈ సమయంలో ప్రసాద్ మరణం యావత్ ప్రజా ఉద్యమాలకు తీరని లోటన్నారు. మోడీ పాలనలో ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసం పెరిగి వేతన జీవులు ఎగువ, దిగువ, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. దేశ సంపద ఒక శాతం మంది వద్ద పోగుపడుతుందని 90 శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారన్నారు. దేశ జనాభాలో యువకుల శాతం పెరుగుతూ యువ భారత్ గా మారుతుందని అదే సమయంలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అమర్జిత్ తెలిపారు. యువశక్తి నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వ రంగంలోని నియామకాలు లేవని ప్రభుత్వ రంగాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తూ అంబానీ, అదానీలకు కట్ట బెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో 25 శాతం మంది రోజు వారి కూలీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరుగుతుండడంతో దేశ వ్యాప్తంగా పలు పోరాటాలు మొదలవుతున్నాయన్నారు.


సాంకేతిక విద్యతో పాటు వివిధ కోర్సుల్లో పేజీలు సాధించి ఉపాధి కోసం డిగ్రీలు చేతపట్టుకుని తిరుగుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని సైతం మోడీ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని మూడు నూతన సాగు చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందులు పెట్టారన్నారు. సుదీర్ఘ కాలం దేశ రాజధాని సరిహద్దుల్లో మిలిటెంట్ పోరాటం తర్వాత వెనక్కి తగ్గిన మళ్లీ దొడ్డిదారిన అమలు చేసేందుకు మోడీ పూనుకుంటున్నారని కౌర్ ఆరోపించారు. అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సైతం కేంద్ర ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను పాలకులు మోసం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో ప్రసాద్ లాంటి పోరాట యోధుడు మరణించడం దురదృష్టకర పరిణామమన్నారు. విద్యారంగాన్ని కాషాయికరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని కౌర్ పిలుపునిచ్చారు. 44 సంవత్సరాల క్రితం ఖమ్మం వచ్చానని మళ్లీ ఇటువంటి విషాద సమయంలో రావడం అత్యంత బాధాకరంగా ఉందన్నారు.

**ప్రసాదు నివాళిగా శత వసంత ముగింపు సభ: కూనంనేని**

తుదిశ్వాస వరకు నిబద్ధత, నిస్వార్థంతో కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేసిన పోటు ప్రసాద్కు నివాళిగా సిపిఐ శత వసంతాల జాతీయ స్థాయి ముగింపు సభ ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోటు ప్రసాద్ సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన

**కుటుంబం నుంచి వచ్చిన పోటు ప్రసాద్ పార్టీ భావజాల వ్యాప్తిలో ముందు వరుసలో నిలిచారన్నారు. ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీని 2**

ఆదర్శంగా తీర్చిదిద్దడంలో పోటు ప్రసాద్ కృషి ఎనలేనిదన్నారు. త్యాగాన్ని సంపదగా మార్చుకున్న కుటుంబం వారిదని త్యాగాలకు, పోరాటాలకు ప్రతీకగా పోటు కుటుంబం మారిందని ఆ కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్న కమ్యూనిస్టులమని గర్వంగా చెప్పుకుంటారని కూనంనేని తెలిపారు. గంగినేని వెంకటేశ్వరరావు రచించిన ఎర్ర జెండాల పుస్తకంలోనూ, సుందరయ్య రచించిన ఆదర్శ కుటుంబాల పుస్తకంలోనూ పోటు ఎర్రమ్మ కుటుంబానికి సముచిత స్థానం ఇవ్వడం గర్వంగా ఉందని ఈ సందర్భగా సాంబశివరావు తెలిపారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని కమ్యూనిస్టు భావజాలం సమస్యలు ఉన్నంత కాలం వ్యాప్తి చెందుతుంది తప్ప ఆగిపోదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ మావోయిస్టులను తుద ముట్టిస్తామని చెప్పడం అవివేకమేనని అది సాధ్యం కాదన్నారు. ప్రసాద్ మరణంతో ఓ విప్లవ గొంతుక మూగబోయిందని ప్రసాద్ స్ఫూర్తితో భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకటరెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, గుమ్మడి నర్సయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఆంధ్రప్రదేశ్ సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, వనజ, కాంగ్రెస్ నాయకులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తుమ్మల యుగంధర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పర్సా పద్మ, బాగం హేమంతరావు, బిఎల్ నాయకులు పోట్ల మాధవరావు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె. రాంనారాయణ, ఎ. ఆదినారాయణ తదితరులు ప్రసంగించగా గిద్దంగుల కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎస్, సాబీర్ పాషా, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, ప్రసాద్ కుమారుడు రాజా సాత్విక్, సతీమణి పోటు నిర్మల, తల్లి సక్కుబాయి, సోదరి. పోటు కళావతి, పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎసికె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, కార్పొరేటర్ బిజి క్లైమెంట్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ఆలోచింపజేశాయి.



# శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజయవంతం




**పెబ్బేరు డిసెంబర్08 (సి కే న్యూస్)**గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురసప్కరించుకొని రామశ్వరమ్మ ఎడ్యుకేషనల్? సొసైటీ, సాత్విక మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజవంతంగా ముగిసింది. పట్టణంలోని రావూస్ కళాశాలలో నిర్వహించిన ఈ టెస్టో 98 మంది విద్యార్థులు పాల్గొని టాలెంట్ టెస్ట్ రాశారు. టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులు చాణక్య స్కూల్కు చెందిన అక్షర మొదటి స్థానంలో నిలిచి రూ.3000 నగదు బహుమతి పొందింది. ప్రతిభ హైస్కూల్కు చెందిన కె. ప్రేమ్ సాయి ద్వితీయ స్థానంలో నిలిచి రూ.2000, శ్రీ చైతన్య స్కూలుకు చెందిన ఎం. అర్జున్ చంద్ర తృతీయ స్థానంలో నిలిచి రూ.1000 నగదు బహుమతులను పొందారు. పెబ్బేరు మాడల్ స్కూల్కు చెందిన ఒమేజ్ కు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి నగదు బహుమతిని పొందాడు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లేశ్, రావూస్ కళాశాల ప్రిన్సిపల్స్ కొండ శ్రీనివాసులు, అమరేందర్ రెడ్డి, వినోద్, రామేశ్వరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మంకాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బండి రవి కుమారును ఘనంగా సన్మానించిన కొండమడుగు గ్రామానికి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 8.**యాదాద్రి భువనగిరి జిల్లా.
కొండ మడుగు గ్రామానికి చెందిన కనక బోయిన గోపాల్ మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి ధర్మకర్త బండి రవి కుమార్ ను ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మండల ఓబీసీఎల్ చిలకమర్రి కనకాచారి జిలకల మల్లేశం యాదవ్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

## తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ నియామకం



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లిని నాగరాజు యాదవ్ నియమించారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామనబోయిన వెంకటేశ్వర్లు(వెంకట్), ప్రధాన కార్యదర్శిగా పొలిమేరి బ్రహ్మారెడ్డిలను నియమిస్తూ వారికి నాగరాజు యాదవ్ నియామక పత్రాలను అందజేశారు. ప్రైవేటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, వారి భద్రతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా నియమితులైన వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డిలు వెల్లడించారు. తమను నియమించిన నాగరాజు యాదవ్, నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని సంజయ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గాలి రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మధురాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు**



**సి.కె న్యూస్ షాద్ నగర్: డిసెంబర్ 8**
షాద్ నగర్ నియోజకవర్గ ఫరూక్ నగర్ మండలంలోని మధురాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల 2002-2003 వ సంవత్సరములో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు షాద్ నగర్ లోని క్రితుంగ రెస్టారెంట్లు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సమ్మేళనంలో విద్యార్థులు 20 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న అందరూ తన చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకునారు.

## సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలి

- గోదావరి నీళ్లకై పాదయాత్ర
- జీవో నెంబర్ 3 ను పునరుద్ధించాలి.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 08**
గోదావరి నీళ్లకై సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు మరణించాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు నుంచి భద్రాచలం కు చేపట్టిన పాదయాత్ర ఆదివారం టేకులపల్లి చేరుకుంది. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివనాయక్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. నీటి వసతి అందుబాటులో లేక చాలామంది రైతన్నలు వర్షం మీద ఆధారపడి పండించే పంటలను గిరిజన రైతులు సాగు చేస్తున్నారు. ఇట్టి రైతులను సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లను అందించి గిరిజన రైతులను వ్యవసాయం రూపంలో అభివృద్ధి చెందేలా చేయాలని గిరిజన అభివృద్ధి కోసం ఈ పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్లను , నీటి సదుపాయం లేని ప్రాంతాలకు అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఈ పాదయాత్రలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ తెలిపారు. 5 వ, 6 వ షెడ్యూల్ గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 3 ను పునరుద్ధించి చట్టబద్ధత కల్పించి 100 శాతం ఏజెన్సీ గిరిజనులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



- సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 08:** సమగ్ర శిక్షా ఉద్యోగులు గత మూడు రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న రిలే నిరసన దీక్షలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ పాల్గొని వారికి మద్దతును,సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ,సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈ లోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి యొక్క ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి యొక్క పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న,కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు ఆ పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో,పాఠశాల విద్యా బలోపేతంలో తమ వంతు పాత్రను పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ దీక్షా శిబిరంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా ఎస్ఎస్సి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య,ప్రధాన కార్యదర్శి చందు భట్టు,వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్దు,ముఖ్య సలహాదారు వనమా సురేష్,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి...

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తాం...**


**పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి**

**పెబ్బేరు డిసెంబర్08 (సి కే న్యూస్)**రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు.ఆదివారం ఆయన కలం నిఘా విలేఖరితో మాట్లాడారు.వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు.వారి కుటుంబాలు అనాథలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడుపుతే పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను,ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయి.పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు.మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యోద్దని,జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి అని,మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు.ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.గంజాయి రవాణా, తాగే వారు పేరు తమకు చెప్పినట్లయితే, మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని,నెంబర్ 87126 70624 కు సమాచారం అందించాలన్నారు.యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండి, భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.




## వివాహ వేడకలలో పాల్గొన్న ప్రముఖులు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వరరావు
- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



**కొల్లాపూర్ డిసెంబర్ 8 (సీకే న్యూస్):** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని చిన్నంబావి మండలం పెద్ద మార్ గ్రామానికి చెందిన బగ్గారి లలిత - నరసింహ రెడ్డి ల ఆహ్వానం మేరకు ఆదివారం శివ నారాయణ రెడ్డి - పర్ణిక వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయు ఆరోగ్యలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల పల్లి జగదీశ్వర్ రావు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి కి బోనాలు పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది
ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్. మార్క సత్యనారాయణ గౌడ్ . మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్. జువ్వగాని శ్రీనివాస్ గౌడ్.జువ్వగాని సుమన్ గౌడ్.బందారపు అనిల్ గౌడ్ .జువ్వగాని భిక్షపతి గౌడ్.జువ్వగాని లచ్చయ్య గౌడ్ .బద్దం నర్సింహా గౌడ్. జువ్వగాని మల్లయ్య గౌడ్. బందారపు నగేష్ గౌడ్. జువ్వగాని నర్సింహా గౌడ్. జువ్వగాని శ్రీహరి గౌడ్. జువ్వగాని నరేష్ గౌడ్.బందారపు హరిబాబు గౌడ్.జువ్వగాని రాములు గౌడ్.జువ్వాగాని స్వామి గౌడ్. దంతూరి శంకరయ్య గౌడ్. కమ్మంపాటి రమేష్ గౌడ్ .నల్లమాస దయాకర్ గౌడ్. నల్లమాస ధనుంజయ గౌడ్. మాధ చంద్రయ్య గౌడ్. దంతూరి నర్సింహా గౌడ్.దంతూరి రమేష్ గౌడ్ .బంధారపు నవీన్ గౌడ్ . శ్రీకాంత్ గౌడ్.బద్దం శివ గౌడ్. కమ్మంపాటి శివ. మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ. రాష్ట్ర కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టఫర్ నియామకం





**సీకే న్యూస్ వలిగొండ.ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 8** :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల.తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా. వలిగొండ మండలము.కు. చెందిన సంగిశెట్టి కిష్టపరును నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ సుల్తానా యాదగిరి నియామక పత్రం ఆదివారం అందజేశారు

## తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఏర్పాటు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్8.**వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తానా యాదగిరి.చేతుల మీదుగా. రాష్ట్ర కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా సంగిశెట్టి క్రిష్టఫర్.ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మంటి రమేష్ ను వలిగొండ మండల అధ్యక్షులుగా గాజుల యాదగిరిని అలాగే మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా చేర్యాల సుగుణమ్మను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఝూర?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే గుర్తించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రాంరెడ్డి.కోశాధికారి చంద్రశేఖర్ ప్రసాద్.. మంతి లింగయ్య.మాధవి. గంగ దారి సత్తయ్య పబ్బు లక్ష్మయ్య. నలబోల్ వెంకటేశం. జోగు యాదయ్య మొగిలిపాక నరసింహ. నకిరేకంటి నరసింహ. మరి మహేష్ కాడికల్లా. లింగయ్య.. తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక. యాదగిరి బృందం. తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలోని ఘనంగా ప్రారంభమైన స్తంభాద్రి ప్రీమియర్ లీగ్



**ఖమ్మం సీ కే న్యూస్ :**ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు ఘనంగా స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కుసుమరాజు,రవి కుమార్ ఆధ్వర్యంలో స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ 6 నిర్వహిస్తున్నారు.ఈ క్రీడలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ రావు,జనరల్ సెక్రటరీ డాక్టర్ జగదీష్, డాక్టర్ కూరపాటి ప్రదీప్,డాక్టర్ ఎం జీవి ప్రవీణ్,డాక్టర్ ఆర్ రవి కుమార్,డాక్టర్ జంగాల సునీల్ కుమార్,డాక్టర్ నందనందన్,డాక్టర్ గోపగాని సురేందర్, డాక్టర్ రాజ్ కుమార్, ఖమ్మం నగరంలోని ప్రముఖ డాక్టర్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ రావు జ్యోతి ప్రజ్వలన చేసిన తర్వాత జాతీయ గీతం ఆలపించి తర్వాత క్రీడలను ప్రారంభించారు.ఈసందర్భంగా నారాయణ రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరం లోని ప్రయివేటు హాస్పిటల్ స్టాఫ్ అందరిని ఐక్యం చేసే పనిలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడలు ఖమ్మం వైద్య రంగానికి మంచి పరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజులలో మరింత ఐక్యతతో పనిచేసేందుకు స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ కు ఖమ్మం ఐఎంఏ పూర్తిగా సహకార అందిస్తుందని అన్నారు.

# హాలో బీసీ చలో ఢిల్లీ బ్రోచర్ ను ఆవిష్కరించిన చైర్ పర్సన్:కాపు



**కొత్తగూడెం సీ కే న్యూస్ :**చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 16, 17, 18 తేదీల్లో చలో ఢిల్లీ బ్రోచర్ని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొన్నం ఉపేందర్ నాయుడు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు రావాల్సిన వాటా విద్య ఉపాధిలో బీసీల రిజర్వేషన్ అలాగే భారతదేశం అంతటా కులగనన జరిగితే మన బీసీల జనాభా ఎంత అనేది రాజ్యాంగ ప్రకారం తెలుస్తుంది కాబట్టి బీసీలంతా ఒకతాటిపై వచ్చి హాలోబీసీ చలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ కాపు కృష్ణ,జర్నలిస్టులు చీమకుర్తి రామకృష్ణ,చెంగపొంగు సైదులు, అప్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క

- ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి
- నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాణోత్ వీరన్న నాయక్




**మహబుబాబాద్ జిల్లా సీ కే న్యూస్ :**జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు సూపరింటెండెంట్ బానోత్ దేవిలాల్ గారి ఆదేశాల మేరకు తొర్రూరు మండలం హచ్చుతండ ప్రాథమిక పాఠశాల నందు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లిఅమ్మ పేరుతో ఒక మొక్కలిఅనే కార్యక్రమం ద్వారా అధిక సంఖ్యలో మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పల్లవి పాల్గొని ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని మొక్కలు నాటడంతోనే పర్యావరణం మెరుగుపడుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాణోత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలంటే అధిక సంఖ్యలో మొక్కలు నాటి కాలుష్యం నివారణకు భాగస్వామ్యం కావాలి పర్యావరణంతోనే అత్యధికంగా వర్షపాతం నమోదు అవుతుంది తద్వారా పంటలు కూడా సమృద్ధిగా పండుతాయి ప్రతి మనిషి తన పుట్టినరోజు లేదా వారికి ఇష్టమైన వ్యక్తి యొక్క గుర్తుగా ఒక మొక్కను నాటాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో లునావత్ అఖిల్, బానోత్ నవీన్, కిరణ్, బిచ్చు, బిక్య, గోపి, గోపాల్, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో జెడి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం..

ఉచిత హెల్త్ క్యాంప్ కి విశేష ఆదరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,**జెడి ఫౌండేషన్ మరియు అంబికా మొబైల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో స్థానిక నన్నపనేని హైస్కూల్లో ,ఖమ్మం శ్రీ సాయి ఈఎన్టి హాస్పిటల్ వారిచే హెల్త్ క్యాంప్ కి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ హెల్త్ క్యాంప్ ని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్ మరియు, ధనికొండ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారస్తులు హార్లిక్స్ సుబ్బారావు ప్రారంభించారు...ఉదయం నుండే పలువురు ప్రజలు ఈ క్యాంప్ నందు పేర్లను నమోదు చేసుకొని, వివిధ రకాల సమస్యల కి డాక్టర్లకి వివరించి, ఈ క్యాంప్ నందే ఉన్న ఉచిత పరీక్షలు, ఎండోస్కోపి, షుగర్ టెస్ట్ లు చేయించుకొని ,ఉచితం గా మందు లు కూడా తీసుకున్నారు.. 250 మంది కి పైగా ప్రజలు ఇక్కడ పరీక్షలు చేయించుకొని మందులు తీసుకొన్నట్లు జేడీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.. ఈ క్యాంప్ నందు శ్రీ సాయి ఈ ఎన్ టి అధినేత డా. సామల అమరనాథ్, స్వయంగా పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా డా. అమరనాథ్ మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి సహకారాన్ని అందించిన జేడీ ఫౌండేషన్ కి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ కి, అంబికా మొబైల్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.. ప్రతి గ్రామానికి ఇటువంటి మెడికల్ క్యాంప్ లు అవసరం ఉందని, వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబికా మొబైల్స్ అధినేత శ్రీ గొంప సురేష్, జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి, పవన్ కుమార్, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, రేసు వెంకటేశ్వర్లు, దిలీప్, నాగేశ్వరరావు. లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతను కోల్పోయాం.



- కొత్త పిచ్చయ్య అందించిన సేవలు మరువలేనివి.
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.
- సిపిఐ అధ్వర్యంలో ఘనంగా కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 08,**పాల్వంచ లో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. రైతు సంఘం( ఏఐకేఎస్ ) మాజీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్త పిచ్చయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాండు రంగపురం గ్రామంలో ఉన్న పిచ్చయ్య స్మారక స్థూపం వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరించి, పూల మాలలు వేసే నివాళి అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఆయన మాట్లడుతూ పాల్వంచ మండలంలో పార్టీ, ప్రజాసంఘాల విస్తరణకు అనలేని కృషి చేస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గా అందించిన సేవలు మరువలేనివి అని ఆయన సేవలను స్మరించుకున్నారు. సమస్యల పై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాలు గ్రామాల ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ, రైతు సంఘం విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. అయినా ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపిఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాస్ రావు, నరహరి నాగేశ్వరరావు, ముత్యాల కిరణ్ కుమార్, మనేం వెంకన్న, జకరయ్య, లింగేశ్వర్, కొంగర అప్పారావు, ఇరుకులపాటి సుధాకర్, నెల్లూరు సతీష్, సత్యనారయణ, ఎర్రగడ్డ ప్రభాకర్, కాసీం, లాల్ పాషా, పిచ్చయ్య కుమారుడు కొత్త సురేష్, సతీమణి సులోచన, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి బోనగిరి జిల్లా ప్రెసిడెంట్ గా కే. మధు



**సి కె న్యూస్ ప్రతినిధి :**నింబుల్ హ్యూమన్ రైట్స్ అధిష్టానం యాదాద్రి బోనగిరి జిల్లా
మండల పరిధిలో నెమరగోముల గ్రామము, ,బీబీనగర్ మండల్, యాదాద్రి బోనగిరి జిల్లాకు చెందిన కొలిచేలిమే మధును యాదాద్రి బోనగిరి జిల్లా అధ్యక్షుడుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మధు మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు చట్టాలపై సరైన అవగాహనలేక వ్యక్తిగతంగా అన్యాయం జరిగినప్పుడు మరియు సమాజంలో తన కండ్లముందే సాటి మనిషికి అన్యాయం జరిగినా ప్రేక్షకపాత్ర పోసించడమే తప్ప మన హక్కులపై అవగాహన కలిగి ఎలా ముందుకు వెళ్ళల్లో తెలియక మనస్సాక్షిని చంపుకొని కక్కలేక మింగలేక నిరాశ నిస్పృహాతో జీవితాన్ని గడపావలసి వస్తుందని వారు పేర్కొన్నారు.

అటువంటి పరిస్థితుల్లో నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్లాట్ ఫామ్ నాకు పరిచయం కావడం చాలా సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.

ఈ క్రమములో వారు మాట్లాడుతూ ఎక్కడైతే మానవ హుక్కుల ఉల్లంఘన జరుగుతుందో, ఎక్కడైతే ప్రజలు అన్యాయనికి గురవుతున్నారో అట్టి విషయం నా దృష్టికి వస్తే కచ్చితంగా సంబంధిత అధికారులతో మాట్లాడి సామాన్య ప్రజలకు న్యాయం జరిగేల నా వంతు కృషి నేను చేస్తానని మధు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ఇట్టి గొప్ప అవకాశాన్ని నాకు కలిగించి నాపై నమ్మకంతో యాదాద్రి భోవనగిరి జిల్లాకు అధ్యక్షునిగా నియమించినందుకు నేషనల్ చైర్మన్ డా. సిహెచ్ విజయ్ మోహన్ రావుకు, నేషనల్ డి. జి. సి. ఓ. ఓ. డా. సి.హెచ్. ప్రవీణ్ రావుకు, నేషనల్ జనరల్ సెక్రటరీ డా. జాన్ కాంతారావుకు, నేషనల్ లీగల్ అడ్వైసర్ డా. వెల్పుల తిరుమల కృష్ణ యాదవ్ కు, నేషనల్ సీనియర్ ప్రెసిడెంట్ డా. పీటర్ నాయక్ లకావత్ కు కృతజ్ఞతలు తెలిపారు.




కరిష్మా తన్నా యొక్క అందమైన ఫోటో మూమెంట్స్

# ఒకే హ్యాట్ కింద ఇద్దరు మిత్రులు




రకుల్ ప్రీత్ సింగ్- ప్రగ్య జైశ్వాల్ స్నేహం గురించి తెలిసిందే. ముంబైలో ఈ భామలిద్దరి స్నేహం ఎప్పుడూ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉంది. ఆ ఇద్దరూ కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా ఒకరితో ఒకరు ఎక్కువ సమయం గడిపేందుకు ఆసక్తిగా ఉన్నారు. ప్రతిసారీ పార్టీలు, వేడుకల్లో తప్పనిసరిగా కలిసే ప్రత్యక్షమవుతున్నారు. ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ 34వ పుట్టినరోజు సందర్భంగా ప్రగ్య ఒక అందమైన ఎమోషనల్ నోట్ తో విషెస్ తెలియజేసింది. ప్రగ్య రాసిన నోట్ సారాంశం ఇలా ఉంది. %--%పుట్టినరోజు శుభాకాంక్షలు సన్‌షైన్ రకుల్ ప్రీత్.. ఇలా అయితే కష్టమే మరి.. నువ్వే మా జీవితాలకు వెలుగు..మీకు ప్రేమ, అంతులేని నవ్వు, గొప్ప ఆహారం, అందమైన ప్రయాణాలు, అద్భుతమైన పని %ు% మాతో కొన్ని సూపర్ సరదా సమయాలు ఉండాలని కోరుకుంటున్నాను%--% అని రకుల్ విష్ చేసింది. లవ్ యు టు ది మూన్ %ు% బ్యాక్.. అందరి అభిమానం! అంటూ ఎమోషనల్ టచ్ ఇచ్చింది. ప్రగ్య బీచ్ వెకేషన్ నుంచి షేర్ చేసిన హాలి ఫోటోగ్రాఫ్స్ వైరల్ గా దూసుకెళుతున్నాయి. ఓ ఫోటోగ్రాఫ్‌లో రకుల్ హ్యాట్ ధరించి కనిపించింది. ఆ ఇద్దరూ బ్లాక్ షేడ్స్ లో స్టైలిష్ గా ఫోజులిచ్చారు. ఒకే హ్యాట్ కింద రకుల్-ప్రగ్య జోడీ నవ్వులు చిందిస్తూ ఫోజులివ్వడం ఎంతో అందంగా కుదిరింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో స్పీడ్ గా వైరల్ అవుతోంది. %రూశ్రీంశీ =ఝు%  - ఆన్ సెట్స్ లోనే మనోళ్ల దసారా ధమాకా! అక్టోబర్ 10, గురువారం నాడు రకుల్ ప్రీత్ సింగ్ తన 34వ పుట్టినరోజును జరుపుకుంటున్న ఈ ప్రత్యేక సందర్భంలో, ఆమె భర్త జాకీ భగ్నాని వారి జీవితంలోని ముఖ్యమైన మూవ్ మెంట్స్ కి సంబంధించిన ఆకట్టుకునే వీడియోను షేర్ చేసారు. దీనికి జాకీ అందమైన క్యాప్షన్ ఇచ్చారు. బీవీ నం.1 (రకుల్ ని అలా పిలుస్తాడు) తనను సజీవంగా ఉన్న అత్యంత సంతోషకరమైన వ్యక్తిగా ఎలా చేసిందో హైలైట్ చేస్తూ నోట్ రాసాడు. జాకీ వారి ఫోటోషూట్‌లు, ఈవెంట్‌లు వివాహం, వివాహానంతర విహారయాత్రల నుండి చక్కగా రూపొందించిన ఫోటోల కోల్లెజ్‌ను షేర్ చేసారు. రకుల్ ఇటీవలే భారతీయుడు 2లో కనిపించింది. తదుపరి దే దే ప్యార్ దే 2లో అజయ్ దేవగన్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోనుంది. అన్షుల్ శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. %ు%-సిరీస్ - లవ్ రంజన్‌ల మద్దతుతో ఈ చిత్రం 1మే 2025న థియేటర్లలోకి రానుంది.



అలయ ఎఫ్ ఈ అద్భుతమైన దుస్తులలో శైలిని కలిగి ఉంది

# ఫోటో స్టోరి: పాలకోవా అందాలు..!



బాలీవుడ్‌లో నటవారసుల హవా కొనసాగుతోంది. గత ఏడాది అరడజను మంది స్టార్ కిడ్స్ తెరకు పరిచయం అయ్యారు. ఓటీటీ, వెండితెరపై అదృష్టం పరీక్షించుకుంటున్నవారిలో నటవారసురాళ్లు ఉన్నారు. వీరంతా పెద్ద తెరపైనా వెలిగేందుకు కలలు కంటున్నారు. బుల్లితెర నటి శ్వేతా తివారీ నటవారసురాలు పాలక్ తివారీ కూడా ఈ జాబితాలో ఉంది. సుహానా, ఖుషి కపూర్ లాంటి భామల కంటే ముందే పాలక్ తివారీ వెండితెరకు పరిచయమైంది.

ఈ బ్యూటీ అందచందాలు కిల్లర్ లుక్స్ కి వీరాభిమానులున్నారు. ఈ అందం ఒక మైమరపు. బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ తో డేటింగ్ చేస్తోందంటూ నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో కొస్తోంది. ఈ జంట రిలేషన్ షిప్ కి ఇరు కుటుంబాల నుంచి అంగీకారం ఉందన్న ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే, పాలక్ - ఇబ్రహీం విహార యాత్రలు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఇప్పుడు నటవారసురలు పాలక్ తివారీ ఇటీవలి మాల్దీవుల విహారయాత్రలో గొప్ప సమయాన్ని గడిపారు. అందుకు రుజువు ఈ ఫోటోలే అంటూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియాల్లో వైరల్ చేసారు నెటిజనులు. పాలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో 4.8 మిలియన్ల మంది అనుచరులకు వెకేషన్ ఫోటోలతో ట్రీటిచ్చింది. అయితే అదే సమయంలో బాయ్‌ఫ్రెండ్ ఇబ్రహీం అలీ ఖాన్ ఇటీవల అదే మాల్దీవుల నుండి తన ఫోటోలను షేర్ చేయడంతో ఆ ఇద్దరూ కలిసే ఉన్నారని.. వారి మధ్యా ఏదో జరుగుతోందంటూ సందేహాలు వ్యక్తమవుతున్నాయి. స్టార్ కిడ్స్ కలిసి తమ విహారయాత్రను ఆస్వాధిస్తున్నారనే ఊహాగానాలకు ఇది తెరతీసింది. అంతేకాదు పాలక్ సోలో ఫోటోలను ఇబ్రహీం ఫోన్ లో తీసారని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. ఇక ఈ ఫోటోగ్రాఫ్స్ లో బాడీ హగ్గింగ్ క్ ట్యూబ్ డ్రెస్‌తో పాలక్ రాక్ చేసింది. వీటిలో కొన్ని పాలక్ సెల్ఫీలు అయితే, మరికొన్నిటిని ఇబ్రహీం అలీ ఖాన్ క్లిక్ చేసారని అభిమానులు భావిస్తున్నారు. ఈ ట్రిప్ లో పాలక్ బోట్ రైడ్‌ను ఆస్వాధించింది. పాలక్ తివారీ, ఇబ్రహీం అలీఖాన్‌లు డేటింగ్‌లో ఉన్నట్లు గత ఏడాది కాలంగా పుకార్లు షికార్ చేయడంతో ఈ ఫోటోలపై ప్రత్యేక ఆసక్తి క్రియేట్ అయింది. పాలక్ తివారీ సల్మాన్ ఖాన్ మల్టీ స్టారర్ చిత్రం కిసీ కా భాయ్ కిసీ కి జాన్‌తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. తదుపరి భారీ చిత్రంలో నటించేందుకు సంతకం చేసిందని కథనాలొచ్చాయి. ఇబ్రహీం అలీ ఖాన్ %-%రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ%-% చిత్రానికి కరణ్ జోహార్ తో కలిసి పని చేసాడు. ఖుషీ కపూర్ తో కలిసి ఓ ప్రాజెక్టు లో ఇబ్రహీం నటిస్తున్నాడు.